తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# ప్రజలే సంక్షేమమే... ప్రధాన ధ్యేయం

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజలు



రేణిగుంట జనవరి 23 ప్రభాతవార్త : రేణిగుంట వారపు సంతలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. గత రెండు రోజుల క్రితం ఇచ్చిన వాగ్దానాలను కట్టుబడి ఎమ్మెల్యే పలు భూమి పూజలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా సంతలో సిమెంట్ బెడ్ల నిర్మాణం, తాగునీటి కోసం బోర్‌డ్రిల్లింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. సంత అభివృద్ధికి సంబంధించిన బ్లూ ప్రింట్‌ను పరిశీలించి, అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగా అభివర్ణించారు. ప్రజలే సంక్షేమమే ప్రధాన అజెండా అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారి నమ్మకాన్ని ఒమ్ము చేయను అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, పిఏసిఆర్డి ప్రభు, అర్బన్ సీఐ శరత్ చంద్ర, అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి,రూరల్ సీఐ మురళీకృష్ణ, గాజుల మండ్యంఎస్సై సుధాకర్, పంచయతీ కార్యదర్శి మణి, తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి సీనియర్ నాయకులు డి పుష్పనాదం, కొరియర్ రవి, కన్నన్‌రెడ్డి, నవాబు, టిడిపి మండల మాజీ ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, శ్రీ గంగమ్మగుడి చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర వడ్డెర సంఘం కార్యదర్శి దేవళ్ల రమణ, తూకివాకం మాజీ సర్పంచ్ భాస్కర్ యాదవ్, అగ్రహారం భాస్కర్‌రెడ్డి, కాకి భాస్కర్, నాదమునిరెడ్డి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు అభిమానులు మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్టేషన్‌లలో ఎవరికివారే!

**-ఫిర్యాదుదారులకు సమాధానం కరువు**
**-క్షేత్రస్థాయిలో స్టార్‌పోలీసు అధికారులకు అవగాహన అవశ్యం**
**-నేరాలనియంత్రణకు విజువల్‌పోలీసింగ్ పటిష్టం కావాలి**
**-పూర్వ, నూతన ఎస్పీ హర్షవర్ధన్‌రాజుపై నమ్మకం**

ప్రభాతవార్త-తిరుపతి:



యాత్రాస్థలం గానేగాక పుణ్యక్షేత్రంగా కూడా ఖ్యాతిచెందిన తిరుపతి జిల్లాలో బాధ్యతగా వ్యవహరిం చాల్సి న పోలీసులు ఎవరికివారే అన్నరీతిలో విధులు నిర్వహించడం విమర్శలకు తావిస్తోంది. ప్రతి పోలీసుస్టేషన్‌లో సిఐ అధికారి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నా,పెరిగిన పనిభారం, ప్రముఖుల పర్యటనల బందోబస్తు విధులతో హెడ్‌కానిస్టేబుల్ ఉద్యోగి స్టేషన్ రైటర్‌గా చలామణి అవుతుండటంతో పోలీసుల పనితీరు కొంతవరకు గాడి తప్పుతోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తనకు కావాల్సి న వారికి విధుల నుండి కొంత విశ్రాంతి కల్పించడం, అత్యవసర సమయాల్లో కూడా కొందరు సిబ్బంది అందుబాటులో లేకపోవడం వంటివి స్టేషన్‌లలో జరుగుతున్నాయని పోలీసుల్లోనే గుసగుసలు. డబుల్‌స్టార్ అధికారులు, క్రిందిస్థాయి పోలీసుల మధ్య అవగాహన లేకపోవడం, ఉన్నవాళ్ళు ఎవరికివారే అన్నట్లు విధులు చేసుకెళు తున్నారనేది సిఐలకు తెలిసిన విషయం. పోలీసువ్యవస్థ క్రమశిక్షణకు మారుపేరు. ఈ శాఖలో తిరుపతివంటి యాత్రాస్థలం, ప్రముఖుల పర్యటనలతో బిజీగా ఉండే చోట్ల పోలీసులు,పై అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరిం చాల్సి న అవసరం కూడా ఉంది. తెలుగురాష్ట్రాల్లోనే తిరుపతి పేరుచెబితే ఎవరికైనా వెంటనే గుర్తుకువచ్చేది పోలీసులే. రోడ్డుపై ఉండి యాత్రికులకు కనిపించేది పోలీసులే. అలాంటి శాఖలో విధులు మరింత బాధ్యతగా నిర్వహించాల్సి న అవసరం కూడా ఉందనేది గ్రహించాలి. తిరుపతి జిల్లాకు నేడు నూతన ఎస్పీగా రెండవసారి బాధ్యతలు చేపట్టనున్న వి.హర్షవర్ధన్‌రాజు పోలీసుస్టేషన్‌లలో మార్పులు తీసుకురావాలని ప్రజలు ఆశిస్తున్నారు. స్టేషన్‌కు అడుగుపెట్టిన బాధితులు, ఫిర్యాదిదారులకు మంచి వాతావరణం కల్పించేలా, సమస్య అడిగి తెలుసుకుని ఊరటకలిగించేలా చూడాల్సి న అవసరం ఉందనేది జనం ఆశిస్తున్న విషయం. యువతులు, మహిళలు, విద్యార్థినులకు రక్షణకు భరోసా మరింతగా కల్పించాల్సి ఉంది. పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల ప్రాంతాల్లో అన్నిచోట్లా మహిళ పోలీసులతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. నామమాత్రంగా విధులు గాక విద్యాసంస్థలు ఉదయం ప్రారంభమసమయంలో, సాయంత్రం వదిలే సమయంలో మహిళ పోలీసులు జాగరూకతతో వ్యవహరించి ఆకతాయిలు, పోకిరీలు ఆగడాలను అడ్డుకట్ట వేయాలి. నగరంలో ఇప్పటికే మందుబాబులు మద్యం మత్తులో గొడవలు పడటం, రౌడీయిజం వంటివి చోటు చేసుకుంటున్నాయి.

**-నేరాలనియంత్రణకు ప్రణాళికలు అవసరం:**

నేరాల నియంత్రణకు తిరుపతినగరంలో ప్రత్యేకంగా క్రైమ్ పోలీసు స్టేషన్ ఉన్నా చిన్నచిన్న నేరాలు, మోటారువాహనాల దొంగతనాలు, జేబుదొంగతనాలు, సెల్‌ఫోన్ చోరీలు, నగదు లావాదేవీలు, చైన్‌స్నాచింగ్ వంటి నేరాలు సంబంధిత పోలీసుస్టేషన్‌లలో కేసులు నమోదు అవుతున్నాయి. ఈ కేసులను పూర్తిగా క్రైమ్ పోలీసు స్టేషన్‌లకే మార్పుచేస్తే నేరస్థుల పట్ల నిఘా, పాతనేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించడం వంటివి జరిగేందుకు చూడొచ్చు. తిరుపతిలో చిన్నచిన్న కేసులు నమోదు లాఅండ్‌ఆర్డర్ పోలీసుస్టేషన్‌లలో పోలీసులు బాధ్యత వహించాల్సి ఉండటంతో చాలావరకు క్రైమ్ పోలీసులు నేరస్తుల పై పట్టు కోల్పోతున్నారనేది ఆ విభాగంలో వ్యాఖ్యలు. ఇక నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, పెరిగిన వాహనాలు, వ్యాపారప్రాంతాలైన తీర్థకట్టవీధి, బజారువీధి, గాంధీరోడ్డు, పూలమఠం, ఆర్‌సిరోడ్డు, ప్రకాశంరోడ్డు, బేరివీధి ప్రాంతాల్లో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో మరీ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతాల్లో ఎస్‌ఐ,సిఐ స్థాయి అధికారులు పర్యవేక్షణ అవసరం ఉందనేది జనం అభిప్రాయం. ఇకసాయంత్రం వేళల్లో తిరుపతి నగరం లోనేగాక శివార్లలో, జిల్లావ్యాప్తంగా విజువల్ పోలీసింగ్ అమలుచేస్తే ప్రజలకు పోలీసులు ఉన్నారనే కనిపించడమేగాక పోకిరీలు, రౌడీయిజం చేసేవారికి ,వాహనాలపై దూసుకెళ్ళేవారికి కొంత భయం ఏర్పడుతుంది. సైబర్‌నేరాలపై జనంలో మరింత అవగాహన కల్పించేలా పోలీసులు వినూత్న ఆలోచనలు చేయాలి. తిరుపతి జిల్లాకు రెండవసారి ఎస్పీగా వస్తున్న హర్షవర్ధనరాజు అడిషనల్ ఎస్పీలు,డిఎస్పీ స్థాయి అధికారులు తప్పనిసరి పర్యవేక్షణలో ఈ బాధ్యతలు అప్పగిస్తే క్రిందిస్థాయి పోలీసుల్లో బాధ్యత పెరగడం, చాలావరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణ సులభమవు తుంది. అమ్మాయిలు, యువతులు పట్ల ఆకతాయిలు,అల్లరిమూకలు ఆగడాలు చేస్తే కఠినంగా వ్యవహరిం చాల్సి న అవసరం కూడా పోలీసులపై ఉంది. మరీ రెండవసారి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపడుతున్న హర్షవర్ధన్‌రాజు సమర్థవంతపాలన అందిస్తారని జిల్లాప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జస్టీస్‌సత్యనారాయణమూర్తి విచారణలో తెలుతుందా!

## ఎవరెవరికి నోటీసులు జారీ చేయనున్నారు?

తిరుపతి,జనవరి 23ప్రభాతవార్త: తిరుమల ఆలయంలో ముగిసిన పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ముందుగానే వరుసగా మూడురోజులకు ఒకేసారి టోకెన్లు జారీచేస్తామని ప్రకటన చేసిన టిటిడి అధికారులు, భక్తుల రద్దీని ముందుగానే ఎందుకు ఊహించలేకపోయారనేది ఇప్పుడు సమాధానం లేని ప్రశ్నగా మారింది. సాధారణంగానే మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనాలకు భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి రావడం పరిపాటి. అదీ టిటిడి ఒకేసారి 1.20లక్షల దర్శన టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయడం కూడా తొక్కిసలాటకు కారణంగానే భావిస్తున్నారు. ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలోని బైరాగిపట్టెడ పద్మావతిపార్కు, శ్రీనివాసం, విష్ణునివాసంలో భారీగా భక్తులు చేరారు.ఇక్కడ సరైన ఏర్పాట్లు, భక్తుల నియంత్రణ చర్యలు తీసుకోవడంలో భద్రత యంత్రాంగం విఫలమైందనే బాధిత భక్తుల వాదన వినిపించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు భక్తుల రద్దీ అనూహ్యంగా ఉంటుందని ముందుగానే తెలిసినా అందుకు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ఎవరి నిర్లక్ష్యం, ఎవరి తప్పిదమనేది ఇప్పుడు విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ ఎం.సత్య నారాయణమూర్తి విచారణలో తేలనున్న అంశం. క్షేత్రస్థాయిలో 8వతేదీ మధ్యాహ్నానికి పరిస్థితి అంచనా వేసినా సాయంత్రం 6గంటలకు అందుకు తగ్గట్లు చర్యలు తీసుకోవడంలో టిటిడి అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసు అధికారులు, రెవెన్యూ యంత్రాంగం కూడా సరైన నిర్ణయాలు తీసుకోలేక పోయారనేది తప్పిదంగానే భావిస్తున్నారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై సిఎం చంద్రబాబునాయుడు కూడా జిల్లా కలెక్టర్, టిటిడి ఈఓపై తీవ్రస్థాయిలో ఆగ్రహం చెందారు. వ్యూహాత్మకంగా భక్తుల రద్దీని అంచనా వేయడంలో పోలీసు,రెవెన్యూ, టిటిడి విజిలెన్స్ అధికారులు విఫలమవడం, ముందుగానే పసిగట్టలేక భద్రత విధుల్లో నిమగ్నమైన పోలీసు అధికారులు విఫలమయ్యారనే విషయం సిఎం తప్పుపట్టారు. కుట్రపూరితంగా జరిగిందా?లేక ఉన్నఫళంగా భక్తుల రద్దీనేపథ్యంలో చోటుచేసుకుందా అనేది మంత్రుల కమిటీ కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. సాధాణంగా రద్దీనెలకొంటే అదనపు పోలీసు బలగాలను రప్పించడం, భక్తులను నియంత్రించి ఒకక్రమపద్ధతిలో అనుమతించడం చేయాలి. అలాంటిదేమీ ముందు జాగ్రత్తలు తీసుకోకుండా పద్మావతిపార్కు వద్ద భక్తులను వదలడానికి గేట్లు తెరవడం కూడా పెద్ద ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈఘటనపై ఇప్పటికే రెండు కేసులు కూడా నమోదయ్యాయి. మొత్తంమీద న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో మూడునాలుగురోజుల్లో విశ్రాంత న్యాయ మూర్తి జస్టీస్ సత్యనారాయణమూర్తి బాధ్యతలు చేపట్టాక ఎవరెవరికి నోటీసులు జారీ చేయనున్నారు? బాధితులైన భక్తుల నుండి వెలువడే వాదనలు, విచారణకు హాజరైన పోలీసు,టిటిడి అధికారులు నుండి రాబట్టే సమాధానాలు ఏముంటాయో?,ఆ తరువాత చర్యలు ఇంకెందరిపై ఉంటాయనేది టిటిడి, పోలీసు, రెవెన్యూవర్గాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

# పలువురి వద్ద బిక్షాటన...ఆకలి తీర్చటమే లక్ష్యం

## కరోనా కాలం నుంచి, స్వయంభువుస్వామి సేవలు



ఆశ్రమంలో సహపంక్తి భోజనాలు అందిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త : స్వచ్ఛంద సేవా సంస్థల ముసుగులో వ్యాపారం సాగిస్తున్న కాలంలో, పలువురి వద్ద బిక్షాటన చేసి, ఆ వచ్చిన దానితో పాదచారుల ఆకలి తీర్చటం, పసిపిల్లలకు శివయ్యకు ప్రతి నిత్యం వందలాది లీటర్ల పాలను అందించటమే జీవితానికి పరమావధిగా ఓ సాధువు సేవలందించటం గమనించదగ్గ విషయం. కరోనా కాలంలో ఆయన అందించిన సేవలు ప్రజలు ఎప్పటికీ మరువరు. శ్రీకాళహస్తి ప్రజలకే కాకుండా తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు కూడా సుపరిచయస్తులయ్యారు. తమిళనాడులో పుట్టి హిమాలయాల్లో సంచరించి సాధన చేసి భక్తులసేవే పరమావధిగా శ్రీకాళహస్తిలో స్థిరపడ్డారు. 1954లో తమిళనాడులోని తిరుచందూరు పుణ్యక్షేత్రంలో ఓ సాధారణ కుటుంబ ంలో జన్మించిన ఆయన 1990లో శ్రీకాళహస్తిలో జరిగిన శుకబ్రహ్మాశ్రమం వార్షికోత్స వ ఆధ్యాత్మిక సభలకు హాజరయ్యారు. ఇక్కడ సాధువుల ప్రసంగాలతో ఆకర్షితులైన స్వయంభువు స్వామి జీవిత సత్యాన్ని ఆశాశ్వతమైన శరీరంపై మక్కువ వదులుకున్నారు. భరద్వాజ మహర్షి జపమాచరించిన భరద్వాజ తీర్థంలో ఓ రెండు గోవులను పెంచుకుంటూ వాటి పాలను శివయ్యకు నైవేద్యం అందిస్తూ తన ప్రస్తానం ప్రారంభించారు. ఆయన సేవలను చూసిన భక్తులు ఆదరించి, లోబావిలో గోశాలను ఏర్పాటు చేసారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల ఆకలి తీర్చుటకు మధ్యాహ్నం వేళల్లో భోజనాలు అందించే వారు. జమ్ములోని కాళీ మందిర్‌లో ఐదేళ్ళ పాటు గడిపిన ఆయనకు పూజారి నారాయణ గురూజీ హితోపదేశం చేసి దక్షిణకైలాసంలో సేవలందించాలని సూచించారు. మళ్ళీ 1997లో శ్రీకాళహస్తికి వచ్చి పదుగురి వద్ద బిక్షాటన చేయటం పాదచారులకు ఆకలి తీర్చుటకు దేవస్థానం టూరిస్టు బస్టాండు సమీపంలో 'సుబ్రమణ్యం స్వామి'ఆశ్రమాన్ని స్థాపించారు. సమీపంలో గోవులకు పాకలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం సుమారు 150గోవులను పోషిస్తున్నారు.

**వచ్చిన పాలు నిరుపేద పిల్లలకు, శివయ్య సేవకు:**

స్వయంభువు స్వామి దక్షిణ కైలాసనాధుని సమీపంలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకొని ఉదయం భక్తులకు అంబలిని అందిస్తూ, తాను పోషిస్తున్న 150 గోవుల నుంచి వచ్చిన పాలను సమీపంలోని రెండు గిరిజన తండాల్లో పిల్లలకు పాలను ఉచితంగా అందిస్తున్నారు. అలాగే శివయ్య అభిషేకానికి పాలను అందిస్తున్నారు. మధ్యాహ్నం దాతల సహకారంతో వందలాది మంది నిరుపేద సాధువులకు ఇక్కడకు వచ్చిన యాత్రికులకు పేరు ప్రఖ్యాతులుగాంచిన భోజనం కన్నా మిన్నగా భోజనం అందిస్తున్నారు. స్వామి అమ్మవార్ల ఉత్స వాలతో పాటు ముందుగా సువాసనలు వెదజల్లే 'సాంబ్రాణి ధూపాన్ని' వేస్తూ సాంబ్రాణి స్వామిగా, పొగస్వామిగా పేరు సంపాదించుకున్నారు.

# రెండవసారి జిల్లా ఎస్పీగా... నేడు హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు



తిరుపతి,జనవరి 23ప్రభాతవార్త: పోలీసుశాఖలో పటిష్టమైన పాలన, ప్రజలకు బాధ్యతయుతమైన సేవలందించాలనే ఆశయం ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజులో స్పష్టంగా కనిపిస్తుంది. పోలీసు వ్యవస్థను గాడినపెట్టడం, ప్రజలకు సత్వర సేవలందిచడంలో ఆయన అను సరించే తీరు మరింత అభినందనీయమే. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేని ధోరణితో పనితీరు సాగిస్తారనడానికి గతంలో తిరుపతిలో క్లిష్టసమయంలో తక్కువకాలం ఎస్పీగా పనిచేసిన అనుభవం గడించారు. తిరుపతి ఎస్పీగా ఆయన గత ఏడాది ఎన్నికల సమయంలో మేనెల 19న ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. సిఐడి నుండి వచ్చిన ఆయన జూన్ 4న జరిగిన ఓట్ల లెక్కింపు తరువాత జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రణాళికాబద్దంగా పనిచేశారు. పోలీసుల్లో బాధ్యతా యుతమైన విధులు నిర్వహించేలా చూశారు. అయితే గత జూన్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటుతో కడపజిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. అక్కడ ముక్కుసూటి తనంతో ఆయన వ్యవహరిచడంతో కొన్నినెలలకే బదిలీ కావాల్సి వచ్చింది. ఇప్పుడు రెండవసారి హర్షవర్ధన్‌రాజును తిరుపతిజిల్లా ఎస్పీగా నియమించడం వెనుక పోలీసుశాఖపై, జిల్లాపై పట్టుకలిగి ఉండటమే ప్రధానం. తిరుపతి జిల్లాకు మరోసారి రావడం ,ఇక్కడ పనిచేసే అవకాశం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలేశుని ఆశీస్సులందుకున్న తరువాత తిరుపతికి చేరుకుని ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు.

**టిడిపిని నమ్ముకున్న డాక్టర్లు...**

# నట్టేట మునిగినట్లేనా!

**- కూటమిలో, డాక్టర్ల రాజకీయ భవిష్యత్ మారేనా**



తిరుపతిహెల్త్, ప్రభాతవార్త : పది మంది పేద ప్రజలకు ఆరోగ్యాన్ని ప్రసాదించే డాక్టర్లు వేలాది మందికి సేవ చేయాలన్న ఓ చిరు ఆశ, సదుద్దేశ్యంతో డాక్టర్లు రాజకీయంలోకి వస్తున్నారు. ఒక పక్క డాక్టర్ వృత్తికి న్యాయం చేస్తూ, మరో పక్క రాజకీయానికి రెండింటికి సమన్యాయం చేసుకుంటూ ఆయా పార్టీల రాజకీయ పెద్దల ఆశీస్సులతో రాజకీయంగా ముందుకు వెళదామని ఎంతో ఆశతో డాక్టర్లు వారికి అనుకూలమైన పార్టీల్లో చేరారు. అయితే వారి ఆశలకు, వారి ఆశయాలకు ఆయా పార్టీల పెద్దలు, రాజకీయ నాయకులు డాక్టర్లు రాజకీయా ల్లోకి అడుగుపెట్టిన కొద్ది నెలల్లోనే వారి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని వాపోతున్నారు. ఒకానొక దశలో జీవన పరిస్థితి, చివరికి ఆర్థిక పరిస్థితి కూడా చిన్నాభిన్నం అయ్యి, చివరికి ఆర్థిక, రాజకీయ పరిస్థితి పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ చందంగా, జీవితాలు ఆగమ్య గోచరాలుగా తయారైయ్యాయని ఆవేదన చెందుతున్నారు. ఎందుకురబ్బా ఈ రాజకీయ రొచ్చులోకి వెళ్ళాము...! ఏదో మన వృత్తికి న్యాయం చేసూకుంటూ పది మందికి ఆరోగ్యాన్ని అందిస్తేచాలు అనే పరిస్థితికి వచ్చారు. ఇందులో ప్రధానంగా శ్రీ సాయిసుధా మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రముఖ కంటి డాక్టర్ సుధారాణి, ఈమె సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆమె చేసిన ఉద్యమం ఎవరూ మరువలేనిది. ఒకానొక దశలో సమైక్యాంధ్ర కోసం జైలుకు కూడా వెళ్ళేందుకు సిద్ధమై, అటు పిమ్మట తన సామాజిక వర్గానికి చెందిన పార్టీఅయిన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీలో ఎన్నో కష్టనష్టాలు పడి, చివరికి రెండు దఫాలు టీడీపీ పార్టీ అధికారంలోకి రాక పోవడంతో ఆమె ఆర్థిక, రాజకీయ పరిస్థితి తలక్రిందులైంది. అదే బాటలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆశాలత కూడా డాక్టర్ వృత్తికి న్యాయం చేస్తూ, ఎంతో ఆశలో టీడీపీ పార్టీలోకి చేరింది. చేరిన రోజు నుంచి ఈమె కాళ్ళు అరిగేలా ప్రతి రోజు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ అధిష్టానం,పెద్దలు, క్రింది స్థాయి కేడర్ నుంచి ఎవరూ ఏమీ చెప్పినా తు.చ తప్పకుండా పనిచేస్తూ వచ్చింది. ఆమె రాజకీయ జీవితం, ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారింది. చివరికి టీడీపీ పార్టీని వీడి ప్రస్తుతం తన డాక్టర్ వృత్తికి న్యాయం చేస్తోంది. ప్రస్తుతం ఎవరైనా పార్టీ నేతలు, కార్యకర్తలు ఆస్పత్రికి వెళ్ళినా వారినుండి తప్పించుకుని తిరగాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఇక డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మొదట తన సొంత లాభం చూసుకుంటూ పది మందికి సేవ చేయాలన్నదే ఈయన ఉద్దేశ్యం. ఆ దిశగా డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం అడుగులు వేస్తూ టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకుని, తన శక్తి కొద్ది టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అతని వ్యాపారాలు అతను చేసుకుంటున్నాడు. అలాగే డాక్టర్ దగ్గుబాటి శ్రీహరిరావు, మొదట తన వృత్తి చేసుకుంటూ పార్టీలకు అతీతంగా పనిచేస్తూ టీడీపీ పార్టీలో అక్కడక్కడ జరిగే కొన్ని క్రియాశీలక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండే వాడు. చివరికి బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకుని, ఆ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నాడు. ఒక ప్రక్క తన వృత్తికి న్యాయం చేస్తూ మరో పక్క బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ముందుకు వెళుతున్నాడు. ఇక ప్రముఖ ఆర్థో డాక్టర్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, మొదటగా తన డాక్టర్ వృత్తి చేసుకుంటూ ఉండేవాడు. ప్రజారాజ్యం పార్టీ రావడంతో పార్టీలో చేరి, ఆ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాడు. పార్టీలో అతనికి మనుగడ లేక పోవడంతో చివరికి పవన్ కళ్యాణ్ పెట్టిన జనసేన పార్టీలో చేరాడు. తన వృత్తికి న్యాయం చేస్తూ జనసేన పార్టీ బలోపేతానికి ఓ యుద్ధసైనికునిలా పనిచేశాడు. కొంత మంది జనసైనుకులను తన వద్ద చేర్చుకుని పార్టీని అంచలంచెలుగా బలోపేతం చేయడంతో పాటు పవన్ కల్యాణ్ అండదండలతో టీటీడీ బోర్డు మెంబరుగా డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ రెండు సంవత్స రాలు కొనసాగాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు తిరుపతి ఎమ్మెల్యే సీటు ఇస్తారని ఎంతో ఆశించి, చివరికి ఆరని శ్రీనివాసులను పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో ఆరని గెలుపుకు పసుపులేటి ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషిచేశారు. ఇక చివరిగా టీడీపీపార్టీలో క్రియా శీలకంగా పనిచేస్తూ తన వృత్తికి న్యాయం చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసే డాక్టర్ రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఓ అడుగు ముందుకు వేసి టీడీపీ పార్టీలో ఎన్నో సంవత్స రాలుగా పనిచేసినా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సీటు ఆశించినా, సిపాయికి కనీసం ఏ పదవి కూడా టీడీపీ పార్టీ అధిష్టానం ఇవ్వక పోవడంతో, ఆ పార్టీలో తనకు సరైన గుర్తింపు లేదని, వైఎస్‌ఆర్‌సీపీ పార్టీలో చేరారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన కష్టాలను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన డాక్టర్ సిపాయిని ఓ మంచి రాజకీయ నాయకుడిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాడు. డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఒక ప్రక్క డాక్టర్ వృత్తికి న్యాయం చేస్తూ మరో పక్క వైఎస్‌ఆర్‌సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడని చెప్ప వచ్చు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుని వున్న ప్రస్తుత డాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. చివరికి కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతోందనీ ఎంతో ఆశతో ఎదురుచూస్తూన్నారు.

# ఉపాధి కల్పించే దిశగా నైపుణ్యాభివృద్ధి

**- సంకల్ప ఫండ్స్ ప్రణాళికలను రూపొందించండి : జిల్లా కలెక్టర్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జనవరి 23 ప్రభాతవార్త : జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంఒ జిల్లా నైపుణ్యాభివృద్ధి , సంకల్ప ఫండ్స్, ఇతర ప్రాజెక్టులు కార్యాచరణ ప్రణాళికల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత వారు కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంకల్ప ఫండ్స్, వినియోగించి ఫ్లానింగ్ ద్వారా కోర్సు లకు శిక్షణ తరగతులు, స్వయం ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఎస్వీ యూనివర్శిటీలో నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి నెల డ్రోన్ ట్రైనింగ్ మీద శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఆర్‌ఎస్‌ఈటీఐ సంస్థ ద్వారా నారావారి పల్లెలోని యువత కోసం లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. సూళ్లూరు పేట నియోజక వర్గంలోని నాయుడు పేట నందు త్వరలో పీఎంకేవీవై-స్కిల్ హబ్, ఇతర శిక్షణ కేంద్రంలా ఏర్పాటు చేయాలన్నారు. పీఎం విశ్వకర్మలో శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు త్వరలో వారికి డీబీటీ సాయం, టూల్ కిట్స్ అందజేయాలని, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.యువత 21 సంవత్స రాలు పైబడి 24 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులు పీఎం ఇంటర్ షిప్ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ కన్వీనర్ డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టీఎస్ శోభన్ బాబు, జీఎం ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ శ్రీరామ్ మూర్తి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం, శ్రీ పద్మావతి యూనివర్శిటీ ప్రతినిధులు ఎల్జీఎం విశ్వనాథరెడ్డి, ఏడీ న్యాక్ సతీష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వెంకటరమణ, సరిత, జీడీఎం సీడప్, ఐటీఐ, పాలిటెక్నిక్ కన్వీనర్స్, ఎస్‌సీ, ఎస్టీ, బీసీ, డీడీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీలు, ఏపీ ఎస్ఎస్‌డీసి, నాక్, సీడ్ యాప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గతం కన్నా భిన్నంగా శివరాత్రి : ఎమ్మెల్యే సుధీర్



శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చేనెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల నునభూతో అన్నట్లు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నా మని శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శివరాత్రిని గతం కన్నా భిన్నంగా నిర్వహించాలన్న తన లక్ష్యం అన్నారు. వచ్చిన భక్తులకు సుదర్శనం ప్రధాన లక్ష్యంగా వివరంచారు. సాధారణంగా 13రోజుల పాటు ఉత్స వాల్లో ఒకే ఒక రోజు ఆలయం లోపల ఉత్స వాలుం టాయన్నారు. మహాశివరాత్రి పర్వదినాన ఒకే ఒక రోజు ఆలయంలో లక్షలాది మంది భక్తులు దర్శనాలకు వస్తుంటారన్నారు. అలాగే 13వ కాలంలో లింగోద్భవ దర్శనం ఉంటుందని వివరించారు.

**కుటుంబ పెత్తనం ఉండదు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలో మహాశివ రాత్రి పర్వదినాన ఈ సారి స్వామి గర్భగుడి ముందు తిష్టవేసే నాయకుడు ఉండరన్నారు. భక్తి భావంతో వచ్చిన వారు వాయుదేవుని లింగాన్ని దర్శించు కుంటారు తప్ప స్వామి అవతారమెత్తే వారు ఉండరన్నారు.గతంలో శివరాత్రి అంటే నాయకుని కుటుంబపెత్తనం సాగిందని ధ్వజమెత్తారు. తండ్రి ఒక చోట, తనయ మరో చోట, భార్య ఇంకొక చోట, కుమారుడు మరో అవతారంలో ఆలయం అంతా తమ పరిధిలో కబ్జా చేసుకొని వ్యవహరించే వారన్నారు. కానీ ఈ ఏడాది నుంచి శివరాత్రిలో మా కుటుంబ పెత్తనం ఉండదన్నారు. భక్తుల సుదర్శనమే ప్రదాన లక్ష్యంగా పని చేస్తామని ఎంఎల్‌ఏ వివరించారు. ఇక ఉచిత బస్సు లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని సన్నిధివీధిలో రోడ్డు వెడల్పుచేస్తున్నామని అలాగే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు. ఇక రాజగోపురం చుట్టూ సిమెంటు రోడ్లును ఏర్పాటు చేస్తున్నామని సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక వేదికను ధూర్జటి కళాప్రాంగణంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. అవసరమైతే కళావేదికను కూడా సాంస్కృతిక కార్యనరకమాలరు ఉపయోగించుకుంటామని సుధీర్‌రెడ్డి వివరించారు. ఈ సారి శివరాత్రికి మంత్రులతో పాటు నాలురు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించాలన్నది ఓ విజన్ అని సుధీర్‌రెడ్డి వివరించారు. అంతేకాక తనకు సనిమా నటులతో ఉన్న సన్నిహితత్వంతో పలువురు కళాకారులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్స వాలకు సంబంధించి ఫిబ్రవరి 1న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని ప్రసాద్,దేవాదాయశాక మంత్రి అనం నారాయణరెడ్డిలతో పాటు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన మంచి నిర్ణయాలు తీసుకోన్నుట్లు తెలిపారు.

## గుంతలమయంలో ఎన్‌హెచ్ 40 హైవే రోడ్డు



**కల్లూరు, జనవరి 2 ప్రభాతవార్త :** పులిచర్ల మండలంలోని దామలచెరువు మీదుగా చిత్తూరు పీలేరు హైవే ఎన్‌హెచ్ 40 రోడ్డు గుంతలమయమైంది. ఎక్కడికక్కడ రోడ్డు అణిగిపోయి వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న టోల్ చార్జీలు వసూలు చేస్తున్న ఎన్‌హెచ్‌అధికారులు స్పందించక పోవడం బాధాకరమని వాహనదారులు నిత్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది పుట్ల బైలు నుంచి కల్లూరు ఘాట్ రోడ్ వరకు మొత్తం రోడ్డు ఎక్కడికి అక్కడ రోడ్డు నాలుగు నుంచి ఆరు ఇంచులు అణిగిపోయి భీటలు వారి ప్రమాదపు అంచున వాహనదారుల ప్రస్తుతం తమ ప్రయాణం సాగిస్తున్నారు. ఈ పరిస్థితి పై వెంటనే హైవే ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై నూతన తారు లేయర్ వేయవలసినదిగా వాహనదారులు కోరుతున్నారు.

## ఆదర్శప్రాయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

సోమల, జనవరి 23 ప్రభాతవార్త



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురు వారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జరుపు కున్నారు. ప్రిన్సి పాల్ గంగాధర నాయుడు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ గౌతమ్ మాట్లా డుతూ 1942లో జపాన్‌లో సుభాష్ చంద్రబోస్ కు నేతా జీఅనేబిరుదుప్రదానంచేశారుఅనితెలిపారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండున సోమలకు నాగబాబు రాక

**సోమల, జనవరి 23 ప్రభాతవార్త :** జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కొణిదెల నాగబాబు ఫిబ్రవరి రెండో తారీఖున సోమలలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరవుతారని జనసేన నాయకులు తెలిపారు. సోమల మండలంలోని సూరయ్యగారిపల్లిలో ఏర్పాటు చేసిన 42 అడుగుల జెండాను ఆయన ఆవిష్కరించనున్నారు. అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణకు జనసేన నాయకులు సమాయత్తమవుతున్నారు.

## మామిడి సాగులో కీలక సూత్రాలను పాటించాలి

**పలమనేరు,జనవరి 23 ప్రభాతవార్త:** మామిడి సాగులో రైతులు కీలక సూత్రాలను పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన రెడ్డి సూచించారు. పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత,పిందె దశలో చేపట్టవలసిన రక్షణలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో పూత కాలం మొదలు కీలక సూత్రాలతో పంటను రక్షించుకోవాలని తెలిపారు.మామిడి వృద్ధి దశలో వాటికి కవర్లు కట్టడంతో నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు.స్థానిక ఉద్యాన కార్యాలయంలో పిందె దశ నుండి కోత దశ వరకు చేపట్ట వలసిన విషయాలపై రైతులకు సిబ్బంది అవగాహన కల్పిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు,రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో వాహనాలు నడపాలి!

**పుంగనూరు రూరల్, జనవరి 23 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాలు నియంత్రణ అందరి బాధ్యత అని పుంగనూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ గుర్తు చేశారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలలో భాగంగా పట్టణంలోని అన్న క్యాంటీన్ దర్గా సర్కిల్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు వాకథాన్ కార్యక్రమం చేపట్టారు. తర్వాత మానవహారం నిర్వహించారు. ప్రాణాలు చాలా విలువైనవని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎంవీఐ సుప్రియ సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి!

**పుంగనూరు రూరల్, జనవరి 23 ప్రభాతవార్త :**

మండలంలోని ఏటవాకిలి క్రాస్ వద్ద గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బైకును సిమెంటు లారీ ఢీకొట్టడంతో ప్రసన్నయ్యగారిపల్లెకు చెందిన గంగాధర్ (45) అక్కడికక్కడే మృతి చెందాడు. దిగువపల్లెకి చెందిన వెంకటరమణారెడ్డి (55) పుంగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య!

**కుప్పం, జనవరి 23ప్రభాతవార్త :**

దాదాపు నాలుగేళ్ల క్రితం వారు ప్రేమించి పెళ్లిచేసుకున్నారు.. వీరికి ఏడాదిన్నర కొడుకు సంతానం.. అయితే భర్త అప్పులుచేయడం, దుర్వ్యసనాలకు అలవాటు పడి భార్యతో తరచూ గొడవపడేవాడని తెలిపారు. ఇతనికి అతని తండ్రి, తల్లి తదితరులు మద్దతు పలకడ ంతో చేసేది లేక ఓ వివాహిత చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మున్సిపల్ పరిధి పలార్లపల్లిలో చోటు చేసుకుదని పోలీసులు వివరించారు.ఈ సంఘటనకు సంబంధించి కుప్పం డిఎస్పీ పార్థసారథి తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం మున్సిపల్ పరిధి పలార్లపల్లికి చెందిన కోదండపాణి అదే గ్రామానికి చెందిన స్వప్న (24)ను నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఏడాదిన్నర వయసు గల కుమారుడు కలడు. అయితే కోదండపాణి దురలవాట్లకు లోనై అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో తన భార్యను వరకట్నం తేవాలని వేధించడం మొదలుపెట్టాడన్నారు. ఇతనికి అతని తల్లిదండ్రులు, సోదరుడు సహకరించడంతో జీవితంపై విరక్తి చెందిన స్వాతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి కుటుంబీకుల మేరకు స్వాతి భర్త, అత్తమామలు, బావపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసులో ముగ్గుర్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## వరసిద్దుని సేవలో ఏలూరు రేంజ్ ఐజి

**కాణిపాకం, జనవరి 23 ప్రభాతవార్త:**

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి వారిని ఏలూరు రేంజ్ ఐజి గురువారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయనకు వేదమండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను,చిత్రపటాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక ఎస్సై ధరణీధర తది తరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీకి రెండు లక్షల వైద్య పరికరాలు వితరణ



**కాణిపాకం, జనవరి 23 ప్రభాతవార్త:** కాణిపాకం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు దాతలు గురువారం రెండు లక్షలు రూపాయలు విలువగల అత్యాధునికి వైద్య పరిక రాలను విరాళంగా అందజేశారు.హైదరాబాద్‌కు చెందిన అవేర్ గ్రూపు( అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్) ఛైర్మన్ మాధవన్, ప్రాజెక్ట్ డైరక్టర్ పి.వరుణ్‌లు వీటిని అందజేశారు. ఈమేరకు వీరు చిత్తూరు ఎస్‌బిఐ వారి సహకారంతో కాణిపీకం పీహెచ్‌సీకి రెండు హైడ్రాలిక్ బెడ్ కాట్‌లు, ఐదు వెయిటింగ్ ఛైర్ స్, వీటర్ ప్యూరిఫై, నాలుగు బీపీ మోనిటర్‌లు, రెండు మెటల్ ఏయిర్ కూలర్లు, రెండు సోలార్ లైట్లు, 20 కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు రీజినల్ మేనేజర్ సురేష్‌బాబు, ఛీప్ మేనేజర్ సురేంద్రబాబు, హెచ్ఆర్ మేనేజర్ బి.శిరీష, బ్రాంచి మేనేజర్ రాజేష్, వైద్యాధికారులు డాక్టర్ స్వాతి సింధూర,డాక్టర్ రాజేశ్వరి, ఎంపీహెచ్‌ఈఓ వి.శివయ్య వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



పూతలపట్టు, జనవరి 23 ప్రభాతవార్త : పూతలపట్టు రంగంపేట ఓవర్ బ్రిడ్జి సమీపన గురువారం పోలీసులు బృందంతో వాహనాలను తనిఖీ చేశారు ఆటోలు బైకులు లారీలు ఆపి లైసెన్సులను తనిఖీ చేశారు. లైసెన్స్ లేని వాహనాలకు చలానా వేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిబంధన ప్రకారం లైసెన్సుల ఉన్న వాహనాల కు అలాంటి పైలు లేకుండా పంపిస్తున్నామని లైసెన్స్ లేని వాహనాలకు అపరాధం చలానా ద్వారా వేస్తున్నామన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం పై అవగాహన పోలీస్ బృందం కల్పించారు.

## బోల్తా పడిన అరటి పండ్లు కంటైనర్



**పూతలపట్టు, జనవరి 23 ప్రభాతవార్త:** కోడూరు నుండి అరటి పండ్లుతో బెంగళూరుకి వెళుతున్న కంటైనర్ తిరుపతి చిత్తూరు హైవే జాతీయ రహదారిపై వేపనపల్లి సమీపాన వెళుతున్న కంటైనర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో మూడు టన్నుల దాని వ్యాల్యూ 30 వేలు రూపాయలు అరటి పండ్లు విలువ ఉండగా కొంతవరకు నష్టమయ్యింది. పోలీస్ సిబ్బంది సంఘటనస్థలానికి చేరుకొని ట్రాఫిక్ కంట్రోల్ చేశారు.

## ఆలయాల్లో పూజలు...అన్నదానాలు

**కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త :**



తెలుగు ప్రజల ఆశాజ్యోతి మంత్రి నారా లోకేష్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం కుప్పంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండు వద్ద ప్రభుత్వ విప్ కంచర్ల, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు కేక్ కట్ చేసి పంచారు. మంత్రి లోకేష్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేపట్టి ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారి సమస్యలు తెలుసుకుని నేడు వాటి పరిష్కారానికి మంత్రి లోకేష్ చొరవ చూపుతున్నారన్నారు. కార్యక్రమాల్లో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, రాష్ట్ర నేతలు సురేష్‌బాబు, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సుధీర్, మాజీ ఎంపిపిలు సాంబశివం, వెంకటేష్, ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, నేతలు సత్యేంద్రశేఖర్, కన్నన్, ఆర్ముగం, రవి, మంజు,లక్ష్మీపురం నారాయణప్ప, శివదేవర్, చెక్కునత్తం మణి, జయరాంనాయుడు, సర్దార్, అన్సర్, ముజీబ్, సతీష్, నరేష్, మహిళా నేతలు అనసూయ, భాగ్యలక్ష్మి త్రిలోక్, సుగుణమ్మ, తిరుమగళ్, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్‌లో 207 మంది రక్తదానం



**కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కుప్పం మున్సిపల్, కుప్పం గ్రామీణ, గుడుపల్లె, రామకుప్పం, శాంతిపురం మండలాలకు చెందిన యువత, నేతలు, కార్యకర్తలు 207మంది శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మంత్రి లోకేష్‌పై తమకు ఉన్న అభిమా నాన్ని చాటుకున్నారు. అనంతరం రక్తదానం చేసిన వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్రనేత సురేష్‌బాబు అభినందించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేత గోపీనాథ్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్, మండల పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథ నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సుధీర్, నేతలు సత్యేంద్రశేఖర్, మంజు, శ్యాంసుందర్, ప్రమోద్, బాలాజీ,మహిళా నేతలు అనసూయ,భాగ్యలక్ష్మి త్రిలోక్, సుగుణమ్మ,తిరుమగళ్,వసంతమ్మ పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై దృష్టి సారించాలి : జాయింట్ కలెక్టర్

***కుప్పం/ గుడుపల్లె, జనవరి 23 ప్రభాతవార్త :***



ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశించారు. గురువారం కుప్పం, గుడుపల్లె మండలాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ అనంతరం రెవెన్యూ అధికారులు, విఆర్వోలు, సర్వేయర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ కుప్పం మండలంలో దాదాపు 466 గ్రీవెన్స్ లు అందాయ న్నారు. వీటిని విఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు పరిష్కరిం చాలని ఆదేశించారు. అలాగే మ్యుటేషన్ పనులు సైతం త్వరగా చేయాలన్నారు. కుప్పం మండలం వెంకటేష్‌పురంలో జరుగుతున్న రీసర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. తొలుత ప్రభుత్వ భూములను పక్కాగా గుర్తించి సర్వే చేయాలని ఆదేశించారు. అంతకుముందు గుడుపల్లె మండలంలో బిసానత్తం బంగారుగనుల ప్రాంతాన్ని జెసి పరిశీలించారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, తహశీల్దార్లు చిట్టిబాబు, సీతారాం, విఆర్వోలు పాల్గొన్నారు.

## కల్లూరు హైవేపై రెండు లారీలు ఢీ

**కల్లూరు, జనవరి 23 ప్రభాతవార్త :**



పులిచెర్ల మండలం కల్లూరు పట్టణ సరిహద్దులోని ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద హైవేపై గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్న ఈ ఘటనలో ఓ లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దట్టమైన పొగ మంచు కారణంగా ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అవకాశాల సద్వినియోగంతో మహిళలు మహరాణులవుతారు




***చౌడేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటే మహిళలు మహరాణులవుతారని ఉదయ్ ఆక్వా రాష్ట్ర ప్రతినిధి ఉదయ్‌కుమార్, ఎంపిడిఓ లీలామాధవిలన్నారు. మండలంలోని కాగతి పంచాయతీ మర్రిమాకుపల్లిలో సమీకృత వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని మహిళా రైతులకు చేపల పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధారిత ప్రాంతాల్లో సేద్యంతోపాటు చేపల పెంపకం అదనపు ఆదాయ వనరుగా ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీతో ఆక్వా యూనిట్‌ను అందిస్తామనీ, నీటి సౌకర్యం వున్నవారు మాత్రమే అర్హులన్నారు. చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు కల్గే లాభాలను వివరించారు. వెలుగు ఎపిఎం సుబ్రమణ్యం, సిసిలు శ్రీనివాసులు, సుగుణ, రమేష్, నాగరత్న, సంఘమిత్రలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**తవణంపల్లె, జనవరి 23 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను గురువారం తవణంపల్లెలో ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా మండల కేంద్రం తవణంపల్లెలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దిలీప్‌నాయుడు మాజీ జడ్పీటీసీలు వెంకటేష్ చౌదరి, కోదండయ్య క్లస్టర ఇన్‌చార్జి సునీల్‌కుమార్ చౌదరి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ శరవణ కుమార్, బిసి సెల్ అధ్యక్షుడు వినాయకం, కార్యదర్శి పట్నం గోపియాదవ్, నాయకులు చిట్టెమ్మ, ఏకాంబరనాయుడు, జయప్రకాష్‌నాయుడు, జగదీష్. జయపాల్, అరగొండ రఘు,నిరంజన్‌రెడ్డి, మిట్లపల్లె మునిరత్నం, పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్ధగిరి హుండీల ద్వారా 11.20 లక్షలు ఆదాయం



**తవణంపల్లె, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 11.20 లక్షలు రూపాయలు ఆదాయంగా లభించింది. గురువారం ఆలయ ఈఓ టి.హను మంతురావు ఆధ్వర్యంలో అరగొండ సప్తగిరి గ్రామీణ బ్యాంకు వారిచే హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈసందర్భంగా 79 రోజులకు గాను 11,20,813 రూపాయలు ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి వెంకట సుబ్బారెడ్డి, సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆఫీసర్ సాయిలోచన్‌రెడ్డి, అర్చకులు, సిబ్బందితో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి ఐదు వెండి బిందెలు విరాళం

**కాణిపాకం, జనవరి 23 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు ఓ భక్తుడు గురువారం పాలాభిషేకం ఐదు వెండి బిందెలను విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సాయిరాజ్ అనే భక్తుడు సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో 5 కిలోల వెండిత ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి బిందెలను ఆలయానికి విరాళంగా అందజేశారు. వీటిని దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాఆయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రితో ముఖాముఖికీ ఐరాల విద్యార్థి ఎంపిక

ఐరాల, జనవరి 23 ప్రభాతవార్త: 'పరీక్షా పే చర్చా' ప్రధాన మంత్రితో ముఖాముఖి కార్యక్రమంకు మండలంలోని ఎం.పైపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సి.రోహిత్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బి.అరుణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 నుండి 29 మధ్య డిల్లీలో భారత ప్రధాని నరేంద్రమోదీతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమానికి పాఠశాలలో 10వ తరతతి చదువుతున్న సి.రోహిత్ ఎంపికైనట్లుతెలిపారు.ఈవిద్యార్థికిపాఠశాలగైడ్‌టీచర్‌పీఆర్.హిమగిరి రెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు.

## వరసిద్దని సన్నిధిలో పూతలపట్టు ఎమ్మెల్యే

**కాణిపాకం, జనవరి 23 ప్రభాతవార్త:** పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ గురువారం



సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరుపై ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈఓ పెంచల కిషోర్ వేదమండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారపల్లె గిరిధర్‌బాబు. స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ జడ్పీటీసీలు ఎం.లత, నరసింహులు నాయుడు, పూర్ణచంద్రరావు, శేషాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## భరతజాతి మరువని మహనీయుడు నేతాజీ

**కుప్పంరూరల్, జనవరి 23 ప్రభాతవార్త :** భరతజాతి మరువని మహనీయుడు నేతాజీ అని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం స్థానిక నేతాజీ విగ్రహానికి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ఎంలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంగ్లేయుల నుంచి స్వాతంత్ర్యం సాధించేందుకు నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ పేరిట పోరాట దళాన్ని ఏర్పాటుచేసి ఆంగ్లేయులపై పోరాటం చేశారన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప దేశభక్తుడు నేతాజీ అని ఆయన అడుగుజాడల్లో నడవాలి్సన అవసరం ఉందన్నారు.కార్యక్రమాల్లో ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, నేతలు శివతేదర్, కెవి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వరాలయంలో ఘనంగా చండీయాగం

**శాంతిపురం, జనవరి 23 ప్రభాతవార్త :**



మండలంలోని తుమ్మిశి గ్రామంలో వెలసిన శ్రీ సోమేశ్వరస్వామి వార్షికోత్స వాలు ఘన ంగా జరుగుతున్నాయి. గురువారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం చండీయాగం, మహాపూర్ణాహుతి, భగవదీ గ్త పారాయణం, ఊంజల్ సేవ నిర్వహించారు. శుక్రవారం గిరిజా కళ్యాణం, గ్రామోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమాల్లో ప్రధాన అర్చకులు అప్పన్నస్వామి, రాజశేఖర్ దీక్షితులు, రామూర్తి, లంక నవీన్‌కుమార్, సుధీర్‌కుమార్, రఘురాం, ఆత్రేయకాంత్, చలపతిస్వామి పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు చెల్లించి తెదేపా శాశ్వత సభ్యత్వం

కుప్పం, జనవరి 23 ప్రభాతవార్త :




శాంతిపురం మండల తెలుగుయువత అధ్యక్షుడు సుబ్రమణ్యం ఆచారి గురువారం లక్ష రూపాయల రుసుం చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ ంను పొందారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఈసందర్భంగా అతన్ని అభినందించారు. టిటిడి బోర్డు సభ్యుడు శాంతారాం,మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు చెక్కునత్తం మణి, సంతోష్, గిరి, సుబ్బు, మురళి, మంజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**పలమనేరు,జనవరి 23ప్రభాతవార్త:**



పట్టణంలోని బిజేపి కార్యాలయంలో గురువారం ఘనంగా సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను బిజేపి నాయకులు నిర్వహించారు.ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా బిజేపి నాయకులు తాతయ్య నాయుడు మాట్లాడుతూ దేశం కోసం కృషి చేసిన వ్యక్తులలో సుభాష్ చంద్రబోస్ కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త :** స్థానిక పట్టణంలోని శ్రీచైతన్యస్కూల్-1 బ్రాంచి విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో క్యాష్ అవార్డు, మెడల్స్ సర్టిఫికెట్లు బహుమతులుగా సాధించారు. ఈసందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యార్థులు అన్ని రకాల ఒలింపియాడ్ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు ఎప్పుడు ముందుంటారన్నారు. ప్రతిభను కనపర్చిన మొత్తం 43మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో హర్ష ఆదిత్య, తుషిత, మనస్విని, చేతన్, మీనాల్, నవ్యలు క్యాష్ అవార్డులు పొందినట్లు వివరించారు. మరియు 17మందికి మెడల్స్, సర్టిఫికెట్లు, 19మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందారు. కార్యక్రమంలో అడకమిక్ కో ఆర్డినేటర్ బాలాజీ, భీంశ్రీశంకర్, సి.బ్యాచ్ ఇన్‌ఛార్జి గిరిజ, ఏవో శివకృష్ణరాజు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రైలుకిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య!



**శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌కు 50మీటర్ల దూరంలో గుర్తు తెలియని సుమారు 48 సంవత్సరాలు కలిగిన వ్యక్తి బుధవారం రాత్రి సమయంలో రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. రైల్వే ఎస్ఐ కె.రవి ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఎవరికైనా వివరాలు తెలిస్తే రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ నరసింహులుకు +91 94412 45189 ఫోన్‌నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

## ఇళ్ళ స్థలాల కోసం తహసీల్దార్‌కి వినతి

**బుచ్చినాయుడు కండ్రిగ, జనవరి 23 ప్రభాతవార్త:**



కనమనంబేడు గ్రామ పంచాయతీలోని అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ నరబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. తమ రెవెన్యూ పరిధిలోని భూమిని ఇతరులు ఆక్రమించారని ఆక్రమణ తొలగించి పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరారు. సీపీఐ నాయకులు చిన్నిరాజ, ధర్మయ్యలు మాట్లాడుతూ బత్తయ్య నాయుడు పేదలకు చెందాల్సిన భూమిని ఆక్రమించడం సరికాదని న్యాయపోరాటం చేసి పేదలకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యోగ ప్రధాయని యోగా

**- వీసీ సీహెచ్ అప్పారావు**

**తిరుపతి విద్య, జనవరి 23 ప్రభాతవార్త :**



ఆరోగ్య ప్రధాయనిగా యోగా అని,ఆర్యోగ సంరక్షణలో యోగా ప్రధాన భూమిక పోషిస్తోందని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు పేర్కొన్నారు. తిరుపతి వివేకానంద కేంద్రం, ఎస్వీయూ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సామూహిక సూర్యనమస్కార్2025 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శరీరంలోని రుగ్మతలకు సరైన ఔషధం యోగానేనన్నారు.విద్యార్థులు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.యోగాసనాల అభ్యసనం మానసిక ఒత్తిడిని తగ్గించి మేధోశక్తిని పెంపొందించేందుకు ఉపకరిస్తుందన్నారు. 10వేల మందితో సూర్యనమస్కార్ కార్యక్రమాన్ని వర్సిటీ గ్రౌండ్లో నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో కన్యాకుమారి వివేకానంద కేంద్ర వైస్ ప్రెసిడెంట్ హనుమంతరావు,వేదిక్, సంస్కృత వర్సిటీల వీసీలు రాణిసదాశివమూర్తి, జీఎస్ఆర్ కృష్ణమూర్తి, మంత్రమహేశ్వరి శక్తి పీఠాధిపతి రమ్యానంద సరస్వతి స్వామి, చెరుకూరి వెంకటేశ్వర్ ప్రసాద్,శ్యాప్ చైర్మన్ రవినాయుడు,పెద్ద సంఖ్యలో పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## కువైట్‌లో సంక్రాంతి సందడి

**తిరుపతిరూరల్, జనవరి23 ప్రభాతవార్త:** గల్ఫ్ కంట్రీ కువైట్‌లో తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో ఇండియన్ సెంట్రల్ స్కూల్లో సంక్రాంతి సందడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా ప్రదర్శనలు ఇచ్చి, తెలుగు ప్రజలను ఉర్రూతలు ఊగించారు. కార్యక్రమంలో సంజయ్ ములుక్ ఐఎఫ్ఎస్ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ప్రముఖ నేపథ్య జానపద కళాకారిణి కుమారి ఉమనేహా, పల్సర్ బైక్ రమణ అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. భోగి మంటలు, కోడి పందాలు, కర్రసాము, చెక్కభజన వంటి సాంప్రదాయ కార్యాకలాపాలతో పాటు కోలాటం, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, పిల్లల ఆహ్లాదకరమైన సంగీతం అలరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళా సమితి అధ్యక్షుడు కృష్ణంరాజు, దొమ్మరాజు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి ప్రసాద్, జనరల్ సెక్రటరీ గుణం శ్రీనివాస్, విష్ణు సైన్స్ సర్వే శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరాశరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పనులు ప్రారంభం

**తిరుచానూరు, జనవరి 23 ప్రభాతవార్త:** తిరుచానూరులోని ప్రసిద్ధి శైవ క్షేత్రం కామాక్షాంబ పరాశరేశ్వర స్వామి ఆలంయంలో రానున్న శివరాత్రి మహోత్సవంకు అలంకార సామగ్రి కోసం గుత్తేదారులను ఆ ఆలయ ఈఓ మునిశేఖర్ స్వాగతించారు. ఈఓ మాట్లాడుతూ తిరుచానూరులో శ్రీ కామాక్షాంబ పరాశరేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 25నుండి 28 తారీకు వరకు మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 26 న మహా శివారాత్రినాడు ఆలయం లోపల అంకారంకు మరియు 28వ తారీకున స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంలో రంగస్థలం అలంకారం కొరకు విడిపువ్వులు, మాలలు, పసుపు కుంకుమ, జాకెట్, కండువ, టెంకాయ, లడ్డూ ప్రసాదము సరఫరా చేయుటకు ఆశక్తి గల గుత్తేదారులు కొటేషన్ వేయటుకు స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కొటేషన్లను జనవరి20వ తారీకు నుండి 30వ తారీకు వరకు 10రోజుల పాటు కాలపరిమితి కలదని వివరించారు.

## నేడు తిరుపతి ఎమ్మెల్యేచే...బీస్ డైరీ ఆవిష్కరణ



**తిరుపతి హెల్త్, జనవరి 23 ప్రభాతవార్త :**

బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి బీస్-2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో ఆవిష్కరించనున్నట్లు బీస్ చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి తోకల అశోక్‌కుమార్ తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న బలిజ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రీ సర్వేలో సమస్యలు పరిష్కరిస్తాం

**విజయపురం, జనవరి 23 ప్రభాతవార్త:**

రీ సర్వే సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దార్ కిరణ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆలపాకంలో రైతుల ఫిర్యాదు మేరకు భూములు పరిశీలించారు. రీ సర్వేలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ కోరారు. రీ సర్వేలో పట్టాదారు పేర్లు మారినా, సర్వే నెంబర్లు మారినా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

## భక్తులకు పలు సదుపాయాలు కల్పించండి: బిజెపి



**శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహోన్నత కార్యక్రమాలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు. ఈ బ్రహ్మోత్సవాలకు ప్రతినిత్యం లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. కాబట్టి సమీక్షలు సమావేశాల్లో నిర్ణయాలను ఆచరణలో ప్రణాళికా బద్ధంగా ఆచరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు ఇటను కోరినట్లు వివరించారు. ఆలయ పరిసరాల్లో నిత్యం సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పార్కింగ్ కోసం శాశ్వత పరిష్కారం ఎంతో అవసరం అన్నారు. నాలుగుమాడావీధుల్లో స్వామి అమనమవార్ల గ్రామోత్సవంలో భక్తులు దర్శించుకునే రీతిలో దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని రమేష్‌బాబుకోరినట్లు వివరించారు.

## దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు, ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం, సూపరింటెండెంట్ నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## 27న సదాశివకోన తలనీలాల వేలం

**వడమాలపేట, జనవరి 23 ప్రభాతవార్త:** వడమాలపేట మండలంలోని సదాశివకోనలో మహా శివరాత్రి సందర్భంగా తలనీలాల వేలం ఈ నెల 27వ తేదీ సోమవారం నిర్వహిస్తున్నట్లు ఈవో జయకృష్ణ తెలిపారు. వడమాలపేటలోని వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఈ వేలం ఉదయం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాలో భక్తులు సమర్పించే తలనీలాలతో పాటు, చిత్ర పౌర్ణమి సందర్భంగా భక్తులు సమర్పించే తలనీలాల పొగు చేయడం కోసం, కామాక్షి దీపాల సేకరణ కోసం పదివేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. అలాగే తాత్కాలిక అంగల్లు, కొబ్బరి చిప్పల సేకరణ కోసం ఐదు వేలు డిపాజిట్‌గా చెల్లించాలని, ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

## ఆధునిక వైద్య పరికరాల వితరణ

**వడమాలపేట, జనవరి 23 ప్రభాతవార్త:** వడమాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగుల సౌకర్యార్థం కోసం అత్యాధునిక వైద్య పరికరాలు వితరణగా అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ మాదవన్ ఎస్‌బీఐ సహకారంతో సుమారు 2 లక్షల విలువ కలిగిన హైడ్రాలిక్ బెడ్‌లు, ఇంజక్షన్ ట్రోలీలు, మెటల్ ఎయిర్ కూలర్ పరికరాలు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌బీఐ ఆర్ఎం వెంకటేశ్వరరావు, హెచ్ఆర్ మేనేజర్ రవికుమార్, మండల వైద్యాధికారి చక్రపాణి, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వాగతం



**రేణిగుంట జనవరి 23 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సిటి రవికి రేణిగుంట విమానాశ్రయంలో గురువారం ఘనంగా స్వాగతం లభించింది. తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో గజమాలతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష వస్త్రాల కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్, జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు ఆర్.హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమల శెట్టి నరేష్, ప్రేమ్ కుమార్‌రెడ్డి, సజ్జలు హరీష్, కనపర్తి రవి తేజ, నాని, గిరిధర్ సాయి, సూర బిందుకుమార్, సిద్ధూ శ్రీనివాస్, చైతన్య, కుమార్, ఆముదాల మునిరాజ, గురుజాల హరీష్, సుబ్బు సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి!

**రేణిగుంట జనవరి 23 ప్రభాతవార్త :** రేణిగుంట పట్టణం రమణ విలాస్ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనాన్ని బుధవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గురు స్వామి (32) అక్కడికక్కడే మృతి చెందాడు. స్టేషన్ రైటర్ గౌరీ నాయుడు తెలిపిన సమాచారం మేరకు రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ చెంగారెడ్డి పల్లె ఎస్టి కాలనీకి చెందిన గురు స్వామి ద్విచక్ర వాహనంపై రేణిగుంట రైల్వే స్టేషన్లో కాంట్రాక్టు విధులకు వెళ్లాడు. విధులు ముగించుకొని తిరిగి తన ఇంటికి వెళ్తుండగా రేణిగుంట కోడూరు మార్గంలో రమణ విలాస్ సర్కిల్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. అర్బన్ సీఐ శరత్చంద్ర ఆదేశాల మేరకు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## భారతజాతి... నేతాజీ ఎప్పటికీ మరువదు.



**రేణిగుంట జనవరి 23 ప్రభాతవార్త :** అజాద్ హింద్ ఫౌజ్ సృష్టికర్త, జైహింద్ నినాద రూపకర్త నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను భారత జాతి ఎప్పటికీ మరచిపోదని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఓ.వి.రమణ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు రేణిగుంట బాలుర ఉన్నత ప్లస్ టు పాఠశాలలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సోషల్ టీచర్ ఇమామ్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**పుత్తూరురూరల్, జనవరి 23 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని వివేకానంద పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సదాశివం నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ డ్రైవ్‌లో 34 మంది ఉద్యోగాలకు ఎంపిక



**పుత్తూరురూరల్, జనవరి 23 ప్రభాతవార్త:** పుత్తూరు మున్సిపాలిటీ, గోవింద పాలెంలోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఫస్ట్‌సోర్స్ ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీలో ఉద్యోగాలకు 165 మంది పాల్గొనగా వివిధ దశలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 34 మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శశికుమార్ తెలియజేశారు. ఎన్నికైన అభ్యర్థులకు ఫస్ట్ సోర్స్ అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం శ్రీ విద్యా కళాశాల చైర్మన్ జి.ఉమామహేశ్వర్, డిగ్రీ కళావాల ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం, ఎంబీఏ, ఎంసీఏ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, అధ్యాపకులు, పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవరచుకోవాలి

**తొట్టంబేడు, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని దిగువసాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యా యులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వంపై ఆజాద్ హింద్ ఫౌజ్ దళాన్ని ఏర్పరచి వీరోచితంగా పోరాడిన దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అని ఆయన్ను స్మరిస్తూ బాల్యం దశ నుండే ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవరచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కాగా గుండేలిగుంట ఉన్నత పాఠశాలలోను నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల



**తిరుపతి విద్య, జనవరి 23 ప్రభాతవార్త:** జాతీయ సంస్కృత వర్సిటీ, ఏబీఆర్ఎస్ఎం, భారతీయ భాషా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు భారతీయ భాషా సమ్మేళనం అనే అంశంపై జరిగే జాతీయ సదస్సుకు సంబంధిచి బ్రోచర్ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఏబీఆర్ఎస్ఎమ్ జాతీయ సహాయ కార్యదర్శి గుంటా లక్ష్మణ్ వర్సిటీ గురువారం ఆవిష్కరించారు. సదస్సుకు తిరుపతిలోని పలు వర్సిటీల నుంచి ప్రముఖులు, అధ్యాపకులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్‌రమాశ్రీ,సెమినార్ కన్వీనర్లు డాక్టర్ బుల్లిదాస్,డాక్టర్ కనపాల కుమార్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పాలి : ఆర్.ఐ.ఒ

**తిరుపతి విద్య, జనవరి 23 ప్రభాతవార్త:**



క్రమశిక్షణకు,ఉత్తమ విద్యా బోధనకు మారుపేరు ఎస్.డి.హెచ్.ఆర్ విద్యాసంస్థలు అని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారి జీవి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మహతి ఆడిటోరి యంలో ఎస్.డి.హెచ్.ఆర్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఆ విద్యాసంస్థల చైర్మన్ డివిఎస్ చక్రవర్తిరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది.కళాశాల వార్షికోత్స వానికి ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదట విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తి రెడ్డి తో పాటు, ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారి ప్రభాకర్‌రెడ్డి,మోటివేటర్, సినీ ఆర్టిస్ట్ ప్రదీప్ కొండిపర్తిలు జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్ధులు అలవర్చుకొని చదువులో రాణించాలని కోరారు. విద్యాసంస్థల చైర్మన్ డిబిఎస్ చక్రవర్తిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యార్థులు చేరినప్పటి నుండి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మంచి ఫలితాలు సాధించడంలో తమ ఆధ్యాపకులు ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉషా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మైక్రోబియల్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సు



**తిరుపతి విద్య, జనవరి 23 ప్రభాతవార్త:** పద్మావతి మహిళా వర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రోబయాలజీ అండ్ బయో టెక్నాలజీ,మలేషియా టెరెంగా వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో మైక్రోబియల్ టెక్నాలజీ,బయో ఇంజనీరింగ్లో గ్లోబల్ అడ్వాన్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సు గురువారం మహిళా వర్సిటీలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వీసీ వి ఉమ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య వ్యవసాయం, పర్యావరణ సుస్థిరతపై నూతన ఆవిష్కరణలతో జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు సమర్పించడం ఆహ్వానించదగ్గ విషయ మన్నారు. పరిశోధనలు సమాజాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. అనంతరం ఆక్వాకల్చర్ పురోగతిపై మలేషియా టెరెంగా డైరెక్టర్ డాక్టర్ ఎంహెచ్ఎ ఇఖ్వానుద్దీన్ ప్రసంగించారు. ఈ సదస్సులో కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ సుధ, కన్వీనర్ ఆర్ జయ మాధురి, డైరెక్టర్ ప్రొఫెసర్ సువర్ణలతాదేవి, కో కన్వీనర్ చండీకుమారి, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## గ్యారంపల్లె రెవెన్యూలో రీ ప్రారంభం



**వెదురుకుప్పం, జనవరి 23 ప్రభాతవార్త :** గ్యారంపల్లె రెవెన్యూలో భూ రీ సర్వే గురువారం డిప్యూటీ తహశీల్దార్ కోమల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండలంలోని బొమ్మయ్యపల్లె సచివాలయం పరిధిలోగల గ్యారంపల్లె రెవెన్యూ పరిధిలో భూ రీ సర్వే ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిలిచిపోయిన రెవెన్యూలలో సర్వేలు పూర్తి చేయడంకు సర్వే ప్రక్రియ ప్రారంభించారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిబ్బందికి సహకరించి భూ సర్వే పూర్తిచేయించుకోవాలన్నారు. సర్వే బృందంకు భూ వివరాలు తెలిపిన ప్రకారం నమోదు చేసుకోని రికార్డు చేయడం జరుగుతుందని వివరించారు.రెవెన్యూ అధికారులు, సర్వే టీం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో మంచినీటి సమస్య



**వెదురుకుప్పం, జనవరి 23 ప్రభాతవార్త :** పెరుమాళ్ళపల్లె దళితవాడలో మంచి నీటి సమస్య నెలకొన్న పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు.. గత కొద్ది రోజులుగా దళితవాడకు తాగునీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడలో సుమారు వంద కుంటుంబాలు నివసిస్తున్నామని నెల రోజులుగా మంచినీరు సరఫరా చేయి బోరు మోటారు మరమ్మతుకు గురికావడంతో అధికారులు పట్టించుకోకపోవడంతో మంచినీటి సమస్య తలెత్తిందన్నారు.రోజు పొలం పనులకు, కూలీ పనులకు వెళ్ళితేగాని పూటగడవద్దు అలాంటి మాకు మంచి నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. వ్యవసాయ బోరు మోటార్ల వద్దకు వెళ్ళి బిందెలతో మంచినీరు తెచ్చుకుంటున్నామని చెప్పారు. ఖాళీ బిందెలతో మహిళలు గ్రామంలోని ఆలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలిసిన సర్పంచ్ శశిఆనందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మీ దళితవాడకు చేరుకుని ట్యాంకర్‌తో మంచినీరు సరఫరా చేసి తాత్కాలికంగా సమస్య పరిష్కరించారు. శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కస్తామని హామిఇచ్చిన్నట్లు చెప్పారు.

## వేదాంతపురంలో దశలవారీగా అభివృద్ధి పనులు



**తిరుపతిరూరల్, జనవరి23 ప్రభాతవార్త:** తిరుపతి రూరల్ మండలం వేదాంత పురం గ్రామ పంచాయతీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ చెఐకులజనార్ధన్ యాదవ్ తెలిపారు. గురువారం వేదాంత పురంలో గ్రామ సర్పంచ్ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పంచాయతీలోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు తీర్మానం చేసారు. నాగరత్నమ్మ కాలనీ, చెంచులక్ష్మీ కాలనీలలో డ్రైన్స్, పాఠశాలకు ప్రహరి నిర్మాణం చేయాలని తీర్మానం చేసారు. అలాగే పంచాయతీలో పారిశుధ్య పనులను మెరుగుపరిచి, దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆశ్రమం రోడ్డు పూర్తిగా దెబ్బతిని, రాకపోకలకు అంతరాయం కలగడంతో తక్షణమే సర్పంచ్ స్పందించి గ్రావేల్‌తో తాత్కలికంగా రోడ్డును పునరుద్దరించిన సంగతి తెల్సిందే. పంచాయతీ కార్యధర్శి మునీశ్వరి, వార్డు సభునయలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి యువత సేవలు ఎంతో అవసరం : సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపటానికి కంకణ బద్దులైన యువ నాయకుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ సేవలు ఎంతో అవసరమని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్‌టీఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారాలోకేష్ జన్మదిన సందర్భంగా సంబరాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ద్వితీయ శ్రేణి నాయకులు,కార్యకర్తలకు ఎంఎల్ఏ తినిపించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు,యువత మండల నాయకుడు డాక్టర్ కృష్ణయాదవ్, కామేష్‌యాదవ్, కాసరం రమేష్, దుర్గాప్రసాద్, వజ్రంకిషోర్,నెమళ్ళ బుజ్జి,సుప్రజ,అస్మత్ జలీల్, మణి, భాస్కర్, కంఠారమేష్, ఆర్ముగం, శ్రీలక్ష్మీ, సుమతి, సుబ్బయ్య, ఉమేష్‌రావు పాల్గొన్నారు.




## ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా కరీముల్లా



**శ్రీకాళహస్తి జనవరి 23 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా తిరుపతి జిల్లా డీసీసి అధ్యక్షులు బాలగురవం బాబు సూచనలతో శ్రీకాళహస్తి నియోజక సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి సారధ్యంలో ముస్లింమైనార్టీ విభాగంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్.కరీముల్లాను నియమిం చారు. ఈ మేరకు జిల్లా కమిటివిభాగ నాయకులకు నియమాక పత్రాలను అందజేస్తామన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన



వెంకటగిరి, జనవరి 23 ప్రభాతవార్త : పట్టణం ఐదవ వార్డు దొమ్మరపాలెంలో తాగునీటి సమస్య చేర్చాలని మున్సిపల్ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే కురుగొండ రామకృష్ణకు వారు వినతిపత్రం అందజేశారు. గత ఎనిమిది నెలల నుండి తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. మున్సిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేదని తెలిపారు. తాగునీరు వాటర్ ట్యాంకుల ద్వారా అప్పుడప్పుడు సరఫరా చేస్తున్నారని అయి కూడా సక్తంగా లేదని వాపోయారు. సంవత్సరం రోజు నుండి తాగునీటి కొరకు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మహిళలకు హామీ ఇచ్చారు. వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## మున్సిపల్ కార్మికులు ధర్నా




వెంకటగిరి, జనవరి 23 ప్రభాతవార్త : మున్సిపల్ సిబ్బంది డిమాండ్ పరిష్కరించే వరకు పోరాటం ఆడదని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డీపల్లి చంగయ్య తెలిపారు. జీతాలు చెల్లించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద సిబ్బంది ధర్నా చేశారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వల్ల వారు పండగ కూడా చేసుకోలేకపోయారని ఆందోళన చేశారు. 18 రోజుల నుండి ఆందోళన చేస్తుంటే ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సంఘం నిధుల ఖర్చు వివరాలు ఇవ్వండి



వెంకటగిరి, జనవరి 23 ప్రభాతవార్త : 14,15 ఆర్థిక సంఘంకు వచ్చిన నిధులను ఎంత ఖర్చు చేశారు, ఎంత మంజూర అయింది వివరాలు ఇవ్వాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ఇన్చార్జి కమిషనర్ వెంకట కృష్ణయ్యను కోరారు. ఏ వార్డుకు ఎంత ఖర్చు చేశారు, ఏ వార్డులో ఏమేమి పనులు చేశారు, వాటి వివరాలు వాటికి కేటాయించడం నిధులు, సాధారణ జనరల్ పండు నిధుల నుండి ఖర్చు చేసిన వివరాలు కూడా తెలియజేయాలని కోరారు.

## మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ : సిఐ



వెంకటగిరి, జనవరి 23 ప్రభాతవార్త : స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని సీఐ ఏవి రమణ తెలిపారు. నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాసిపేట నేతాజీ విగ్రహం వద్ద 128వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణం లేని వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. బ్రిటిష్ వారిని ధైర్యంగా ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నవభారత్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రారెడ్డి, ప్రణతి ఫౌండేషన్ సుంకర రవి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నర్రా రవి, వడ్లమూడి భాస్కర్, విజయలక్ష్మి, రమణ, హనుమంతు, నేతాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అలిమిలి మల్లికార్జున, ఉపాధ్యక్షులు ముంజులూరు నవీన్, కార్యదర్శి కాసుల సుధాకర్, సహ కార్యదర్శి నిర్మల్, కోశాధికారి తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుగంగ ఉధృతం... ఆందోళనలో రైతులు



కోట, జనవరి 23 ప్రభాతవార్త : కోట మండలం చిట్టేడు పంచాయతీలో తెలుగుగంగ కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్‌లో కురిసిన వర్షాలకు మండలంలోని చెరువులన్నీ నిండుకుండలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుగంగ కాలువ ద్వారా అధికారులు నీటిని విడుదల చేశారు. దీంతో కాలువలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. గత మూడురోజుల క్రితం ఊనుగుంటపాలెం సమీపంలో గంగ కాలువకు గండ్లు పడి తాటి చెరువుపై ఆ నీటి ప్రభావంతో సుమారు 30 ఎకరాలు వరిపంట మునకకు గురయింది. అధికారులు స్పందించి గండ్లు యుద్ధప్రాతిపదికన పూడ్చారు. ఈ నేపథ్యంలో అధికారులు నీళ్లను విడుదల చేయడం ఆపేశామని చెప్పినప్పటికీ ప్రవాహం ఏమాత్రం తగ్గలేదు. కట్టలు బలహీనంగా ఉండటంతో ఎక్కడ నీటి ప్రవాహం మళ్లీ పంట పొలాలపై పడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై తెలుగుగంగ ఏఇ నిరంజన్‌కుమార్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, నీటి విడుదల ఆపామని తెలిపారు.

## అపాచీ వద్ద రోడ్డు భద్రత అవగాహన సదస్సు



తడ, జనవరి 23 ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించి గమ్యస్థానానికి సురక్షితంగా చేరాలని సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ కోరారు. గురువారం తడ మండలం మాంబట్టు వద్దనున్న అపాచీ షూ తయారీ కేంద్రంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ కొండప్పనాయుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేగం వద్దు.. ప్రాణం ముద్దు, ఓవర్ టేక్ చేయరాదు, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపవద్దంటూ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అపాచీ వాహనాల డ్రైవర్లు, పలువురు ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి : ఎమ్మెల్యే




గూడూరు, జనవరి 23 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వి చక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్టీవో కిషోర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు ఆజాద్ జాకీర్, శాంతి, ప్రభాకర్, ఆర్టీవో సిబ్బంది శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్, రాజయ్య, రామకృష్ణ, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## మా గ్రామాల మున్సిపాలిటీలో కలపొద్దు



గూడూరు, జనవరి 23 ప్రభాతవార్త : గూడూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నెలటూరు, చెన్నూరు, చిల్లకూరు, పోటి పాలెంగ్రామాలను గత ప్రభుత్వం హయాంలో గూడూరు మున్సిపాలిటీ పరిధిలో విలీనం చేయడం జరిగింది. అయితే అప్పటినుండి ఆ గ్రామాల అభివృద్ధి విషయంలో శూన్యం కావడం జరిగిన విషయం అందరికి తెలిసిందే. అయితే ఇటీవల ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండేందుకు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, కమిషనర్ వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. ముక్తకంఠంతో మా పంచాయతీలను మున్సిపాలిటీలో కలపద్దని కలిపిన దానివల్ల అనేక రకాలుగా ఇబ్బందులు గురవుతున్నామని వారు విన్నవించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకునేందుకే గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మేరకు మీరు తెలిపిన విషయాన్ని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని పోతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



గూడూరు, జనవరి 23 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో గురువారం ఉదయం ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహన దారులు నిబంధనలు పాటించకుండా వాహనాల నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఒకటో పట్టణ సీఐ శేఖర్ బాబు అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో గురువారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వివిధ కేసుల్లో ఫైన్ వేయబడిన వాహనాలు కట్టకుండా తిరుగుతున్న వాహనాలను పట్టుకొని ఫైన్ కట్టాలని లేకుంటే వాహనాలు సీజింగ్ చేయడం జరుగుతుందని డ్రైవర్లకు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి ఎలిమెంట్ ధరించాలని వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని హెచ్చరించారు. నిబంధన పాటించని ఆటోలకు అపరాధ రుస్తు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతయ్య సిబ్బంది ఉన్నారు.

## అశోక సెంటర్లో పోలీసులు సోదాలు



వాకాడు, జనవరి 23 ప్రభాతవార్త : వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ కూడలిలో వాకాడు ఇన్చార్జి ఎస్ఐ పవన్‌కుమార్ తన బృందంతో వాహనదారులు పై సోదాలు జరిపారు. కూడలి సమీపంలోని రాకపోకలు చేపడుతున్న వాహన దారులును ఆపి వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్స్‌తో పాటు వాహనాలలో మాదకద్రవ్యాలను పరిశీలించారు. కొన్ని వాహనాలకు చలాన్ వేశారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



వాకాడు, జనవరి 23 ప్రభాతవార్త : వాకాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టరు వారి సిబ్బందితో ఎక్సైజ్ వేయుగుంటపాలెం గ్రామంలో యనయం వెంకటయ్య అక్రమ మద్యం తరలిస్తుండడంతో కేసు నమోదు చేసారు. వాకాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైన అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



నాయుడుపేట, జనవరి 23 ప్రభాతవార్త : నాయుడుపేట మండలంలోని అన్నమేడు గ్రామంలో జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రసాద్‌రావు మాట్లడుతూ వరిపైరు పొట్టదశలో ఉన్నప్పుడు ఎలుకలు మొక్కను కత్తెరించి రైతులకు నష్టం కలిగిస్తున్నా యని తెలియజేశారు. ఎలుకలు నిర్మూలనకు 100గ్రాముల గ్రోమోడయోలిన్ మందును 4కెజిల బియ్యపు నూకలు,100గ్రాముల నూనిలో కలిపి చిన్నచిన్న పొట్లాలు కట్టి పోలాల్లో ఉన్న బోరియలులో పెట్టాలని తెలిపారు. ఈవిధంగా చేయడం ద్వార పంటపొలాల్లో ఎలుకలను నిర్మూలించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన చేతులు మీదుగా రైతులకు ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేశారు. అన్నమేడు గ్రామంలో రైతులతో కలిసి పంటపొలాల్లో ఎలుకల మందును బోరియలులో విధిగా పెట్టించడం జరిగింది. ఈకార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయాధికారి గణేష్, ఏఈఓ పుట్టయ్య, వివిఎ ఆదినారాయణరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## 29న తై అమావాస్య పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే నెల నెలా ఓ ఉత్సవంలో భాగంగా ఈ నెల 29న తై అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరాజు ఉదయం ఆలయం నుంచి స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా భరద్వాజ తీర్థంలోకి తీసుకెళ్ళనున్నట్లు వివరించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి ఏడాదిలో ఒక సారి మాత్రమే వెళ్ళె భరద్వాజ తీర్థంలో వెలసిన భరద్వాజేశ్వరుని ఆలయానికి పూజలకు తీసుకెళ్ళనున్నట్లు వివరించారు. భరద్వాజేశ్వరుని సన్నిధిలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ప్రతిష్టించి విశేష అభిషేకాలు, నైవేద్యం, మంత్రపుష్పం, హారతులివ్వబడుతుందన్నారు. తదుపరి స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా ఆలయానికి చేర్చబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉదయం మూడు కాలాల్లో అభిషేకాలు, అర్జిత సేవలు దేవస్థానమే నిర్వహించబడుతుందన్నారు. అయితే రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా జరుగుతుందన్నారు. ఓ వైపు తై అమావాస్య రద్దీతోపాటు శివరాత్రి ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికపై నిర్వహిస్తున్నట్లు బాపిరాజు వివరించారు.



మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా అలిపిరి పాదాల మండపం వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట పుష్పావతి - ప్రభాతవార్త, తిరుపతి

## ముగిసిన అధ్యయనోత్సవాలు

తిరుమల, జనవరి 23 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 25రోజులపాటు జరిగని అధ్యయనోత్సవాలు గురువారం సాయంత్రం ముగిశాయి. గత నెల 30వతేదీ ప్రారంభమైన ఈ అధ్యయనోత్సవాలు 25 రోజుల పాటు సాగాయి. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేశారు.

## శ్రీవారి సేవలో అపోలో ఆస్పత్రి ఛైర్మన్



తిరుమల, జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: అపోలో ఆస్పత్రి వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్‌సిరెడ్డి, ఆస్పత్రి ఎండి ప్రీతారెడ్డి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రంలో యువతరానికి స్ఫూర్తిగా లోకేష్

**-శాసనసభ్యులు గాలి భానుప్రకాశ్**



పుత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త : విద్యా వ్యవస్థలో నవీన మార్పులతో, టిడిపిలో కోటి మంది సభ్యత్వంతో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ప్రశంసించారు. నారా లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా లోకేష్ రాజకీయాల్లో తనదైన మార్కుతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అనంతరం స్థానిక వేదవ్యాస స్కూలులో మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎస్.ఎన్.ధనపాల్, నాయకులు డి.ఎన్.ఏలుమలై (అమ్ములు), డి.ఎస్.గణేష్, జి.బాబు తదితరులు పాల్గొన్నారు.

**లోకేష్ నేతృత్వంలో టిడిపి బలోపేతం : విజయ్‌బాబు**



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో భవిష్యత్‌లో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. గురువారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎంబి రోడ్డులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరమేశ్వర మంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.ధనపాల్, మహిళా విభాగం నగరి నియోజకవర్గ కార్యదర్శి నాగరత్న, నాయకులు దాసరి విజయ్‌చౌదరి, మధుసూదనరాజు, విజయశేఖర్‌నాయుడు, దాసరి అజయ్ చౌదరి, కుమార్‌రెడ్డి, భాస్కర్, పూల సుధ, మణికంఠ, చంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐచే విద్యార్థులకు సైకిల్స్ విరాళం




తిరుపతి, విద్య 23 జనవరి ప్రభాతవార్త : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా, తిరుపతిలోని సత్యనారాయణపురంలోని ప్రభుత్వ జెడ్.పీ.ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10 హెర్క్యులస్ లేడీబర్డ్ సైకిళ్లను విరాళంగా ఇవ్వడం జరిగింది. సుమారు 1 లక్ష విలువైన ఈ సైకిళ్లను ఎస్బిఐ తిరుపతి ప్రాంతీయ మేనేజర్ యస్ వెంకటేశ్వర రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యకు మద్దతు ఇవ్వడంలో, విద్యార్థులకు మెరుగైన వృద్ధి అవకాశాలను కల్పించడంలో ఎస్‌బిఐ యొక్క నిబద్ధతను హైలైట్ చేశారు. విద్యార్థులకు రవాణా సవాళ్లను తగ్గించడం, విద్యాపరమైన నైపుణ్యాన్ని సాధించడానికి వారిని ప్రేరేపించడం ఈ చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ప్రభావవంతమైన సి.ఎస్.ఆర్ కార్యకలాపాల ద్వారా సమాజ సంక్షేమం, అభివృద్ధికి ఎస్‌బిఐ తన అంకితభావంతో విద్యార్థులకు పనిచేయడంలో ఎల్లప్పుడూ స్థిరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆర్ బి ఓ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు,

## మంత్రి నారాయణను అరెస్ట్ చేయాలి

**-మాజీ మంత్రి రోజా డిమాండ్**

పుత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త : అనంతపురంలోని నారాయణ కాలేజీలో నాల్గో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో నారాయణ విద్యా సంస్థల అధినేత అయిన మునిసిపల్ శాఖ మంత్రి నారాయణను అరెస్ట్ చేయాలని టూరిజం శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం, తీవ్రమైన వత్తిడి కారణంగా నారాయణ విద్యా సంస్థల్లో విద్యార్థులు తరచూ ఆత్మహత్యలకు పాల్పడడం గతంలో కూడా జరిగిందని తెలిపారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థలో పోటీ పడేందుకు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను బలిపశువులను చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు విద్యా శాఖ నిబంధనలను ఏ మాత్రం పాటించరని విమర్శలు వున్నాయని తెలిపారు. భావి భారతదేశానికి సేవలందించే యువతరం నారాయణ విద్యా సంస్థల్లో కార్పొరేట్ విద్యాసంస్థల మధ్య పోటీలో నలిగిపోతోందని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించి విద్యార్థి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మంత్రి నారాయణను అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డస్ట్‌బిన్‌లకు బదులు బాటిళ్ళను వాడదాం



శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నేడు సమాజంలో చోటు చేసుకుంటున్న కలుషితాన్ని తొలగించుకొనుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ పిలుపు నిచ్చారు. గురువారం ఆమె మాట్లాడుతూ నేడు ఎటు చూసినా ప్లాస్టిక్ వాడకంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మట్టిలో కలిసి పోయే ఉత్పత్తులు వస్తున్నాయని వాటిని వాడుటకు ప్రయత్నిద్దామని ఆమె వివరించారు. ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి కనీసం 20 ప్లాస్టిక్ సంచులు దర్శనమిస్తుంటా యన్నారు. ఉప్పు నుంచి నూనెల వరకు ప్రతిదీ ప్లాస్టిక్ సంచులే అన్నారు. అయితే కొత్తగా డస్ట్‌బిన్‌లకు బదులు వాటర్ బాటిల్స్‌లో ఈ బ్యాగులను వేసే సదుపాయం వచ్చిందన్నారు. వారం వరకు ఈ సీసాలో నింపవచ్చు. సరైన మూతతో డస్ట్‌బిన్‌లో వేయవచ్చునని వివరించారు. ఉత్పత్తిదారులు ఎంఎల్‌ఏ ద్వారా అధికారులకు ఉత్పత్తి విధానం, అలాగే బాటిల్స్ కవర్లు చూపి, ఇవి బయో డిగ్రెడబుల్ కవర్లు అని వివరించారు.

## గ్రామ ప్రజల వినతులను... ప్రాధాన్యత క్రమంలో నిరువేరుస్తాం

**- పంచాయతీ సెక్రటరీ వెంకటరత్నం**

తిరుచానూరు, జనవరి 23 ప్రభాతవార్త: గ్రామ ప్రజల అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో నిరవేరుస్తామని ఆ గ్రామ సెక్రటరీ వెంకటరత్నం తెలియజేశారు. తిరుచానూరులో గురువారం ఉదయం పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ విద్య, వైద్య, అంగన్ వాడి, ఐసిడియస్ వారి వారి శాఖలో అభివృద్ధి కావలసిన అంశాలను గ్రామ సభలో చర్చించి ప్రధాన్యతా క్రమంలో నిరవేరుస్తామని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులను సభలోని గ్రామస్తులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యశోద, ఎంపిటిసిలు శేఖర్, శివసంకర్, వార్డు సభ్యులు మునేంద్రరాయల్, చంద్రశేఖర్, యోగానంద రెడ్డి, జయలక్ష్మి, వాసు, మునిరత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన తండ్రిపై... ఫోక్సో కేసు నమోదు!

తిరుపతి కార్పొరేషన్, జనవరి 23 ప్రభాతవార్త : కన్న కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన తండ్రిపై కేసు నమోదు చేసినట్లు అలిపిరి సిఐ రామ్ కిషోర్ తెలిపారు. తిరుపతి ఆటోనగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ అశోక్ (45)కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉంది. కుమార్తె (16) శ్రీకాళహస్తిలోని ఓ వసతి గృహ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా కుమార్తె ఇంటికి వచ్చింది. ఆ సమయంలో కుమార్తె పక్కన నిద్రకు ఉపక్రమించిన తండ్రి అశోక్ చేతులు వేసి ఇబ్బంది పెట్టాడు. పగలు సైతం అసభ్యంగా ప్రవర్తించాడని, గమనించిన అశోక్ భార్య ఏమిటీ ప్రవర్తన అంటూ మందలించింది. సరదాగా అంటూ తప్పించుకు తిరిగాడని, సెలవుల తర్వాత కుమార్తెతో మాట్లాడిన తల్లికి తండ్రి ప్రవర్తన చెప్పి కన్నీటి పర్యంతమైదన్నారు. అమ్మకు చెబితే నీ సంగతి చూస్తానని బెదిరించడం వల్ల చెప్పలేదని చెప్పిందని, ఆ మాటలు విని కలత చెందిన తల్లి తన భర్తపై అలిపిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.